# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 27 ఏప్రిల్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


### అద్దె బకాయలు చెల్లించలేదని...
## ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన యజమాని




02లో



# అక్రమంగా చెరువు మట్టిని ఇటుక బట్టీలకు తరలింపు

**- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు.. - రైతుల పేరిట ఇటుక బట్టిలకు తరలింపు**

తుంగతుర్తి,ఏప్రిల్ 26(నినాదం న్యూస్): నాగారం మండల పరిధిలోని ఫణిగిరి బౌద్ధ క్షేత్రం పక్కన ఉన్న చెరువు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని ఇటుక బట్టిలకు తరలిస్తున్నారు.చెరువు మట్టిని రైతులు పొలంలో పోసుకోవడంతో పంట పొలాలు సారవంతంగా మారి అధిక దిగుబడినిస్తాయి.కానీ దానికి విరుద్ధంగా కొంతమంది తమ స్వలాభం కోసం ఇటుకల బట్టి వ్యాపారితో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రభుత్వ అనుమతులు లేకుండానే రైతుల పొలాలకు తరలిస్తున్నామని చెప్పి 100 నుండి 150 ట్రాక్టర్ల మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు.ప్రభుత్వ సంపదను కాపాడవలసిన ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్టు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.మండల పరిధిలోని ఇరిగేషన్ శాఖ అధికారులకు మామూల్ల మత్తు విడ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇకనైన జిల్లా కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ సంపదను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఎన్నికల నియమావళిని పాటించాలి



**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్**

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** లోక సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు.శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలో ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా? ఎన్నికల ప్రవర్తనా నియమాలని పాటిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.

08లో

### మాట.. మూట.. తూటా..
## కెసిఆర్ తత్వం



**చింతపల్లి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** అమాయక తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పడం, ఓట్ల కోసం డబ్బుల మూటలు అందించడం, వినని పరిస్థితులలో తూటా పేల్చడానికైనా సిద్ధపడే దుర్మార్గమైనతత్వం కేసీఆర్ సొంతమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి అన్నారు.

వివరాలు 2లో

## వివాహా వేడుకల్లో పాల్గొన్న దండేటికార్ ప్రసాద్

**చింతపల్లి ,ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి యాదయ్య మంగమ్మ ల కుమారుడు మిడిదొడ్డి నరసింహ వివాహం కొండమల్లెపల్లి లోని ఒక ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహా వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పందుల సత్తయ్య, ఏర్పుల జంగయ్య ,యాచారం సత్యనారాయణ , బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు అరేకంటి మురళి, మహమ్మద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన
# ఎంపీపీ చంద్రమోహన్



**కేసముద్రం ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్ హరిహర గార్డెన్‌లోజరిగిన రాపోలు శ్రీనివాస్ మంజుల కుమార్తె నైన రమ్య మహేందర్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఎండి రఫీ,రాజేష్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## వాహన తనిఖీలో 18 లక్షల పట్టివేత




**కేసముద్రం, ఏప్రిల్ 26, (నినాదం న్యూస్):** ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలలో భాగంగా, కేసముద్రం కోరుకొండ పెల్లి క్రాస్ పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్ట గా రూ.18 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒక కారు ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని కేసముద్రం ఎస్ ఐ వంశీధర్ తెలిపారు.

# మాట.. మూట.. తూటా.. కెసిఆర్ తత్వం

**చింతపల్లి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** అమాయక తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పడం, ఓట్ల కోసం డబ్బుల మూటలు అందించడం, వినని పరిస్థితులలో తూటా పేల్చడానికైనా సిద్ధపడే దుర్మార్గమైనతత్వం కేసీఆర్ సొంతమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నేతృత్వంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అధ్యక్షతన జరిగిన పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడం, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. బి, ఆర్ ఎస్, బిజెపి పార్టీలు ప్రజలకు చేసింది శూన్యమని ఆయన అన్నారు. కేవలం ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, అమాయక తెలంగాణ ప్రజలను మోసం చేసి, కోట్ల రూపాయలను అక్రమంగా గడించాడని ఆయన ఆరోపించారు. దళిత బంధు, మూడెకరాల భూమి దళితులకు ఇస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిన ఘనత కేసీఆర్ సొంతమని ఆయన అన్నారు. నక్కల గండి పథకాన్ని పూర్తి చేసే వరకు కుర్చీ వేసుకుని కూర్చుంటానని చెప్పిన కేసీఆర్ ఒక రైతు ద్రోహి అని ఆయన అభివర్ణించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దివాలా తీయించిన కేసీఆర్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చో పెట్టారని ఆయన అన్నారు. మత ద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవా లని చూస్తున్న మోడీకి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. కోటి ఉద్యోగాలు



ఇస్తామని చెప్పి మోసం చేసిన మోడీని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. చేయి గుర్తుకు ఓటు వేసి తన కుమారుడు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎంతో పగడ్బందీగా అమలు చేస్తున్న తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారని అన్నారు. ఎన్నికలు రావడం కారణంగా సమయానికి రుణమాఫీ చేయలేకపోవడం జరిగిందని, అంతేగాని ఎన్నికలననంతరం ఆగస్టు మాసంలో రుణమాఫీ చేయడం తథ్యం అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ,ప్రతి మండల స్థాయి నాయకుడు చిత్తశుద్ధితో కృషిచేసి తమ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కుందూరు రఘువీర్ రెడ్డికి దేవరకొండ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మెజార్టీ ని అందించడానికి ప్రతి ఒక్కరు శ్రమించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించినట్లయితే, పార్లమెంటు నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో దేవరకొండ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అద్దె బకాయలు చెల్లించలేదని...
# ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన యజమాని

## ఇబ్బందులు పడ్డ రోగులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26(నినాదం న్యూస్)** అద్దె బకాయిలు చెల్లించలేదని మిర్యాలగూడ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి భవన యజమాని తాళం వేశారు. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాలకు వెళితే నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో కార్మికులకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 2017లోకి అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాల పాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్ లో పడ్డాయి. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్నత అధికారులు పలుమార్లు అద్దె బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసిన నిధులు లేక నిలిచిపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో అద్దె బిల్లులు వస్తాయని ఆశించిన భవనాల యజమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. అద్దెలు రాకపోవడంతో భవనాల యాజమాన్యాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు



విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయిన అద్దె బకాయిలు రాకపోవడంతో మిర్యాలగూడలోని భవన యజమాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీకు తాళం వేశారు. 19 నెలల బకాయిలు సుమారు 8.23 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయి. డిస్పెన్సరీ ఆసుపత్రికి తాళం వేయడంతో ఓపిలు నిలిచి పోయాయి. దీంతో వైద్య సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. వైద్య సేవలు పొందెందుకు, మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులు సేవలు లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. శని, ఆదివారాలు ఆసుపత్రికి సెలవు ఉండడంతో దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే రోగులు మందులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### పలుమార్లు ఉన్నతాధికారులకు అడిగాం: యజమాని కృష్ణ

తన భవనాన్ని 2017లో ఈఎస్ఐ ఆసుపత్రి డిస్పెన్సరీకి అద్దెకు ఇచ్చాను. ముందు రెండు సంవత్సరాలు పాటు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించారు. 2019 నుంచి అప్పుడప్పుడు అద్దె బిల్లులు ఇస్తున్నారు. అయిన ఓపిక పట్టాము. గత 19 నెల నుంచి అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. గతంలో సంవత్సరానికి ఓసారి అద్దెలు చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 19 నెలలుగా అధికారులు, ప్రభుత్వం అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్ళాం తప్పని పరిస్థితిలో భవనానికి తాళం వేయాల్సి వచ్చింది.




### ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం: ఆస్పత్రి డాక్టర్ అరుణాచలం

భవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈ భవనానికి నెలకు 45,765 రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దె బకాయి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల పరిస్థితి ఇంతే ఉందన్నారు. ఈ విషయం పై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్కు సమాచారం ఇచ్చామన్నారు. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్ ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థిని కడియం కావ్యను గెలిపించాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ మారుస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్లో శాఖ కార్యదర్శిల విస్తృత సమావేశం నిర్వహించారు సమావేశానికి పార్టీ జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యము అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీలను, ఐటీలను, సిబిఐలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను లొంగ తీసుకోవడం లొంగని నాయకులను జిల్లాలో గుకి అక్రమ కేసులు పెట్టించడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మోడీ అమలు చేయలేదు. లేని పేదలందరికీ 10 లక్షలు ఇచ్చి ఇంటి స్థల మిత్రమన్న మాట గాలిలో కలిసింది. జీరో అకౌంట్ లో 15 లక్షల రూపాయలు ఇస్తామని జీరో అకౌంట్ ఓపెన్ చేసి ఒక్క రూపాయి బిళ్ళ ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిండు మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని ఒక్కరి కూడా ఉద్యోగం ఇవ్వ కుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమ



య్యిండు. రైతు వ్యతిరేక 3 అగ్రి చట్టాలు తెచ్చి రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించటం వలన ఆ తప్పనిసరి పరిస్థితులలో రద్దు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మోడీ సర్కార్ కి ఎదురయింది. అయినా ఇంకా కనీసం మద్దతు ధర ప్రకటించిన టువంటి పరిస్థితి ఉంది చట్టం కూడా చేయ లేదు. ఉపాధి హామీ చట్టంలో రోజుకు 600 రూపాయలు సంవత్సరానికి 200 రోజుల పనిగా అనిపిస్తామని నిధులు కేటాయించలేదు మున్సిపా లిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయలేదు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసి పోడు భూములకు పట్టకుండా పోడు రైతు లు అందరికీ అన్యాయం చేసిండు మోడీ సర్కా రు. మోడీ పాలనలో దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద చిన్న పిల్లల మీద దాడులు హత్య లు, అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి.కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాల్ని మార్చి పెట్టుబ డుదారులకు అనుకూ లంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మిక వర్గానికి వ్యతిరే కమైనటువంటి నిర్ణయా లు తీసుకున్నాడు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి. కూటమి తరపున కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్,మేకల మహేందరూ, శేఖర్, శ్రీధరు,లక్ష్మక్క,రాజీని, గోవర్ధన్, కోసరి రమేష్,నరేష్, మహేశ్వరి, ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్నికలప్పుడే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకొస్తయ్

## కమాన్పూర్ మండలంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎన్నికల ప్రచారం



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26( నినాదం న్యూస్)** ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లు పథకాలు గుర్తుకు వస్తాయని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత పథకాల అమ లుకు వాయిదా వేస్తారని ఆయన ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు మద్దతుగా శుక్రవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట, నాగారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దని పుట్ట మధూకర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లీ వస్తున్నారని అన్నారు .అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పార్లమెంట్ ఎన్నికల్లో పాత విజయాలు చెబుతున్నారని ఆరోపించారు రుణమాఫీ హామీని అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసి కొట్లాటలు పెట్టిస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వానిదేన న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనస్సున్న మారాజు కొప్పుల ఈశ్వర్కు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.'

## జాబ్ మేళా విజయవంతం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** సూర్యాపేటలోని శ్రీ వెంకటే శ్వర డిగ్రీ పీజీ కళాశాలలో శుక్ర వారం అపోలో ఫార్మసీ,అపోలో ఆసుప త్రుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంత మైందని కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు 400 మంది విద్యార్థులు హాజర య్యారని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల లో వైద్య ఆరోగ్య సేవలకు మంచి ప్రాధా న్యత ఉందని వైద్య సేవలపై అవగాహన ఉంటే ఉపాధి లభిస్తుందని అన్నారు.ఎంపికైన విద్యారు ధులకు ఆఫర్ లెటర్ ను అందజేశారు మిగి లిన విద్యార్థులకు మే2న అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో అపోలో హెచ్ ఆర్ రఘుపతి టాస్క్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే



**చింతపల్లి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయంలో గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు గాను శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆటపాటలతో అలరించారు. అనంతరం చిన్నా రులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ. లావణ్య కుమారి చిన్నారులకు అభివృద్ధి నివేదికలను అందజే శారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ సుగుణ, అంగన్వాడి ఉపాధ్యా యులు వనం పద్మావతి, గోవిందు అంజలి, సుంకోజు పద్మావతి,వసీమ బేగం, హెల్పేర్ లు పుల్లమ, యాదమ్మ, సల్మా బేగం, హసీనా, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో కంకణాల వెంకట్ రెడ్డి



**చింతపల్లి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలలో బి ఆర్ ఎస్.పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.గౌడుకొండ్ల గ్రామానికి చెందిన దేశిడి లక్ష్మమ్మ రాజయ్య గౌడ్ ల కుమార్తె శీరీష ,శివ గౌడ్ , గొల్లపల్లి గ్రామానికి చెందిన అనంతుల సాలమ్మ పరమేష్ గౌడ్ కుమారుడు మహేందర్ గౌడ్ బాలమణి ,ప్రశాంతపురి తండాకు చెందిన బాణావత్ అరుణ, లక్ష్మణ్ ల కుమారుడు ప్రవీణ్ కుమార్ ,మౌనిక ,గౌడుకొండ్ల ఎస్.వి.ఆర్ గార్డెన్స్ లో జరిగిన పుప్పాల యాదమ్మ ,యాదయ్య ల కుమారుడు జగదీష్ ,మమత ల వివాహాలకు ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తక్కళ్లపల్లి యం.పి.టి.సి పోగాకు శ్రీశైలం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్,బాదేపల్లి నీరంజన్ గౌడ్,పందుల జగదీష్,నాగరాజు, మాచర్ల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థుల ఔదార్యం





**రామగిరి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 3వ తరగతి చదువుతున్న విద్యార్తిని సహస్ర, 1వ తరగతి చదువుతున్న విద్యార్థి రియాన్ష్ వారి తండ్రి అయిన కన్నాల. రమేష్ ప్రాంక్రియాటిస్ బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఏప్రిల్ 14వ తేదీన సాక్షిలో లి"ఆదుకోండి"లి కథనం కి స్పందిస్తూ కృష్ణవేణి విద్యార్థులు, ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు మరియు మేనేజ్మెంట్ తరుపున సేకరించిన రూ. 15,000/- కన్నాల.రమేష్ సోదరుడు అయిన కన్నాల సంపత్ కి అంద జేయడం జరిగింది.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**నూతనకల్ ఏప్రిల్ 26నినాదం న్యూస్:** మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని డిఆర్డిఏ పిడి మధుసూదనరాజు అన్నారు. శు క్రవారం గుండ్లసింగారం,ఎడవల్లి సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలవకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అన్నారు. కొనుగోలు కేంద్రాలు తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ,తాలు లేకుండా చూసి కొనుగోలు చేయాలని ధాన్యాన్ని ఆన్లైన్ చేసిన బిల్లులు వెంటనే పడేటట్టు చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మురళి, ఏపీ ఎం కరుణాకర్ ,ఏఈఓ శ్రావణి ,సిసి సరస్వతి, ముత్తయ్య, నిర్వాహకులు ,కమిటీ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

### కంట్రోల్ రూమ్, సి విజిల్ తదితర విభాగాలను

## పరిశీలించిన రాజకీయ పరిశీలకులు



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 26(నినాదం న్యూస్)** లోక సభ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని, సోషల్ మీడియా, సువిధ, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ కంట్రోల్ రూమ్ , సి విజిల్ తదితర విభాగాలను జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ, ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోగ్ జీవన్ గాంకర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు ,సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ఇచ్చిన ప్రకటనల గుర్తింపు, పెయిడ్ న్యూస్ స్కానింగ్, రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తదితర రిజిస్టర్ లను తనిఖీ చేశారు.అనంతరం సోషల్ మీడియా విభాగాన్ని సందర్శించి సోషల్ మీడియా పోస్టింగ్ లను పరిశీలన చేశారు. ఆ తర్వాత సువిధ ద్వారా ఇచ్చే అనుమతులు, సి-విజిల్ యాప్ కు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం, తదితర విభాగాల సందర్శన సందర్భంగా ఆయా రిజిస్టర్ లను తనిఖీ చేసి తెలుసుకున్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, ఎం సి ఎం సి మెంబర్ సెక్రటరీ, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతిరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## మండల బిజెపి ఇన్చార్జిగా భాస్కర్ రెడ్డి



**కాటారం ఏప్రిల్ 26 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండలానికి బిజెపి ఇన్చార్జిగా బొమ్మన భాస్కర్ రెడ్డిని నియమించి నియామక పత్రం అందజేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చదుపట్ల సునీల్ రెడ్డి ఈ సందర్భంగా బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ మహాదేవపూర్ మండల ఇన్చార్జిగా నియమానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు అలాగే పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను క్రమశిక్షణతో విజయవంతం చేస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఆదర్శనీయంగా కాబోతున్న అందురాలి పెళ్లి

- **మహిళా లోకం మెచ్చుకునేలా పెంచిన తల్లి**
- **పుట్టుగుడ్డి కి పుస్తకట్టేందుకు ముందుకు వచ్చిన యువకుడు సందీప్**
- **నేటి సమాజానికి వీరి వివాహం ఆదర్శనియం..**





**కోదాడ,ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** అక్కా చెల్లెలు పుట్టుకతోనే అంధులు. చిన్నతనంలోనే తండ్రి చనిపోయారు తల్లి అన్ని తానే కండ్లు లేని ఇద్దరి కూతుళ్లను కంటికి రెప్పలా సాకింది. అన్నీ తానే వారికి వెలుగుని చూపించింది. ప్రస్తుత సమాజం కడుపులో ఉన్న అమ్మాయిని కడ తీర్చే నేటి సమాజంలో ఇద్దరి కూతుర్లను కంటికి రెప్పలా కాపాడి, తన శక్తి మేర చదివించింది. నేడు తన చిన్న కూతురుని ఒక అయ్య చేతిలో పెట్టబోతుంది. కళ్ళు లేని ఆ తల్లిని పెళ్లి చేసుకునేందుకు ముందుకు వచ్చిన యువకుడిని ప్రతి ఒక్కరు అభినందించారు. వీరి పెళ్లిని చూసేందుకు గ్రామస్తులు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ దంపతులను ఆశీర్వదించేందుకు సంసిద్ధమయ్యారు. నేడు (శనివారం ) ప్రధానం కాగా, ఆదివారం నాడు వరుడి స్వగృహం నందు వివాహం జరగనుంది. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాల వరంకు చెందిన మల్లయ్య,యశోదలకు ఇద్దరు కూతుళ్లు. నాగమణి, అనూష కానీ పుట్టిన ఇద్దరి కూతుర్లు పుట్టుకతోనే చూపు కోల్పోయారు. అందరితో కలిసి ఆడుకోవలసిన వారు, ప్రపంచాన్ని తమ కండ్లతో. చూడాల్సిన వారు ఎటువంటి ఆనందాలు లేక రంగుల ప్రపంచాన్ని చూడలేక అమ్మానాన్నలతోనే కాలం వెలదీశారు. కష్టాల్లో ఉన్న ఆ కుటుంబం పై దేవుడు కఠినంగా వ్యవహరించి చిన్నతనంలోనే తండ్రిని దూరం చేశాడు.. తండ్రి కోల్పోయినప్పటికీ తల్లి యశోద భయపడలేదు... పిల్లల్ని కూలి పనులు చేస్తూ కంటికి రెప్పలా సాకింది. కండ్లు లేకపోయినా పిల్లలని చదివించుకోవచ్చని, చదివిస్తే వారి కాళ్ళ మీద వాళ్ళు బతుకుతారు అని తన బంధువులు మల్లం వెంకటేశ్వర్లు, రూనీస్ రాణి ఇచ్చిన సూచనలతో నల్లగొండలోని ప్రభుత్వ అందుల పాఠశాలలో చేర్పించింది. బ్రెయిలి లిపి ద్వారా పదవ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేశారు అనంతరం మహబూబ్నగర్లోని ఇంటర్ పూర్తి చేసి ఆన్లైన్ క్లాసులు వింటూ డిగ్రీలు సాధించారు. అనూష చదువు సాగిస్తూనే అనారోగ్యంతో బాధపడు తుంది. చిన్న కూతురు నాగమణి పెళ్లి చేసేం దుకు తల్లి యశోద, బావ వెంకటేశ్వర్లు చొరవ తో బాధ్యత తీసుకుంది. ఖమ్మం జిల్లా ముది గొండ మండలం చిరుమూర్తి కి చెందిన సోమ గానీ వెంకటేశ్వర్లు ఈశ్వరమ్మ ఏకైక కుమారుడు సందీప్, అందురాలు నాగమణి పెండ్లి చేసుకు నేందుకు మంచి మనసుతో ముందుకు వచ్చాడు ఒక్కగానొక్క కొడుకు అందురాలు అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించడం నాగమణి సందీప్ వివాహం ఆదర్శనీయంగా మారింది. వ్యవసాయ కుటుంబమైన సందీప్ అందురాలని పెళ్లి చేసుకుని జీవితాంతం తన బాధ్యతను తీసుకునేందుకు సిద్ధం కావడం పాలవరం ప్రజల్లో మర్చిపోలేని ఆనందాన్ని ఇచ్చిందని పెళ్లి చూపుల నిశ్చయ తాంబూల సమయంలో నాగమణి సందీప్ జంటను చూసి బంధువు లంతా సంబరపడిపోయారు.... ఇదంతా ఒక ఎత్తు అయితే... పెళ్లి పీటలపై పెళ్లికూతురుకు తాళికట్టి భర్తను కండ్లరా చూసుకోలేకపోయినా పురోహితుల మంత్రోచ్ఛాల మధ్య, మంగళ వాయిద్యాల మధ్య జిలకర బెల్లం నుంచి తాళి కట్టే వరకు భర్త స్పర్శ తన ఊపిరిగా పెళ్లి పీటలపై మురిసిపోనుంది ఆ తల్లి అనూష. అడుగడుగునా అడుగు వేసి నడిపిం చగా ఇక భర్తతో ఏడడుగులు నడిచేందుకు సిద్ధమైంది నాగమణిఅత్తగారింట్లో కొత్త జీవితం ఎలా ఉంటుందో చూసుకోలేకపో యినా భర్తను ఆసరాగా కోటి ఆశలతో మరికొత్త ప్రపంచం లోని అడుగు పెట్టనుంది ఈ ఆదర్శ వివాహం నేటి సమాజానికి భవితరాలకు గుర్తులు పోయేలా నిలుస్తుందని ఆశిస్తూ ఆశీర్వదిద్దాం.

# హరీష్‌రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ చేసి చూపిస్తుంది**




**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మంత్రి కొండా సురేఖ ప్రచారం. పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్ల మెంట్ నియోజకవర్గానికి సంబంధించి అత్యధిక మెజార్టీ గజ్వేల్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచే వస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా సిద్దిపేటకు వెళుతూ, మార్గమధ్యంలో గజ్వేల్‌లో ని దౌలతాపూర్ లో కాంగ్రెస్ నాయకుడు బంగారెడ్డి ఇంట్లో మంత్రి సురేఖ భోజనం చేశారు.ఈ సందర్భంగా మీడి యాతో మాట్లాడాతూ నీలం మధుకు భారీ మెజా ర్టీ కట్టబెట్టేందుకు నాయకులు చాలా కష్టపడు తున్నారని, తొమ్మిదన్నరేండ్ల పాలనలో కేసీఆర్ గ్రామాలకు చేసింది శూన్యమని, అసెం బ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో సభకు రాకుండా, రైతులను మభ్యపెడుతూ యాత్రలు చేపట్టడం, టివి కార్యక్రమాల్లో పాల్గొనటం, బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి బిజెపి తో కలుస్తాడంటూ ప్రజలను అపోహలకు గురిచేస్తూ ఓడిపోయామన్న విసుగుతో కేసీఆర్ నానాటికీ మరింత దిగజారి పోతున్నాడని మంత్రి సురేఖ విమర్శించారు. రేపు బిఆర్ఎస్ కు పట్టిన గతే కేంద్రంలో బిజెపి కి పడుతుందని తెల్చి చెప్పారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. దేవున్ని చూపిస్తూ ఓట్లడిగే సంస్కృతిని బిజెపి ప్రారంభించిందని, అయోధ్యలో సీత, లక్ష్మణ, హనుమంతులవారు లేకుండా బాలరా మున్ని ఒంటరిగా నిలబెట్టిన ఘనత మోడీకే దక్కిందని అన్నారు.ఉత్తర భారతదేశంలో బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసారని తెలిసి ఇప్పుడు దక్షిణభార తదేశం మీద, ప్రత్యేకంగా తెలంగాణ పై బిజెపి ఫోకస్ చేసిందని మంత్రి తెలిపారు. కేసీఆర్ ఒకవంతు రాష్ట్రానికి అన్యా యం చేస్తే, మోడీ రెండొంతులు అన్యాయం చేశాడని, కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశం బాగుపడుతుం దని, కాంగ్రెస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారం టీలను అమలుచేసి చూపిస్తా యని మంత్రి తెల్చి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయ దం ఖాయమని, హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని, ఛాలెంజ్ లు చేయడం కాదు, వాటిని నిలుపుకోవాలని హరీష్ రావుకు మంత్రి సురేఖ సూచించారు. బిఆర్ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు రైతులను ఆదుకోలేదు. అధికా రంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించు కోని కేసీఆర్ ఎన్నికల నేపథ్యంలో రైతుల పరా మర్శకు బయలుదేరిందని, ప్రజల సమస్యలను పరిష్కరించేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమేనని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. మెదక్ సీటును గెలిపించుకొని రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇస్తామని మంత్రి సురేఖ తెల్చి చెప్పారు.

# ఎన్నికల ప్రచారంలో దూకుడుగా బిజెపి...!

**ఉదయం రాత్రి వేళలో ముమ్మరంగా ప్రచారం..!!**

**పాలేరు ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కాంక్షిస్తూ నేలకొండపల్లి మండల బిజెపి గ్రామ గ్రామాన బూత్ స్థాయిలో గడప గడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎండలు మండుతున్న వేళ ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నేలకొండపల్లి మండలంలో ప్రతిరోజు ప్రచారం నిర్వహిస్తు న్నారు. సాయంత్రం వాతావరణం చల్లబడిన తర్వాత ఐదు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ప్రచారం నిర్వహిస్తూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు విస్తృతంగా పంపిణీ చేస్తున్నారు. దేశం కోసం మోడీ ఖమ్మం అభివృద్ధి కోసం వినోద రావు నినాదాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి మండల బిజెపికి పాలేరు నియోజకవర్గ బాధ్యులు జిల్లా రాష్ట్రస్థాయి నాయకుల పర్యవేక్షణలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ దూకుడును ప్రదర్శిస్తున్నారు. మండలవ్యాప్తంగా ప్రతి గ్రామంలో దాదాపుగా ఇటీవల బూత్ స్థాయి కమిటీలను నియమించారు. బూత్ కమిటీల బాధ్యుల సమాచారాన్ని జిల్లా రాష్ట్ర కార్యాలయాలకు అనుసంధానం చేసి బాధ్యులతో ఫోన్ సంభాషణలు సాగిస్తున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు వివరాలను బాధ్యులకు వివరిస్తూ సంభాషణలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. కాగా మును పెన్నడులేనివిధంగా ప్రచారం నిర్వహిస్తూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఎన్నికల గుర్తు గులాబీ గుర్తుపై ఓటు వేసి మోడీని



మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని గులాబీ గుర్తుపై వేసే ప్రతి ఓటు మోడీకి వేసినట్లేనని బిజెపి ప్రచార నిర్వాహకులు నాయకులు ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు.

## మల్కాజ్గిరి ఎంపీగా సునీత మహేందర్ రెడ్డిని గెలిపిద్దాం



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. అల్వాల్ 134 డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ లోని వాసవి నగర్. జానకి నగర్. భీమ్రావు నగర్. ఆనంద్ నగర్ బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంచుతూ, ఓటర్లను చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, అశోక్ కుమార్ నాగేశ్వరరావు, దేవేందర్, నల్ల బలవంతరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దేవేందర్ , ఉదయ్, ప్రవీణ్, సీనియర్ నాయకురాలు లావణ్య. లావణ్య కృష్ణ, అరవింద్, వరమ్మ. నిర్మల, శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి జేఈఈ మెయిన్స్ మరియు ఇంటర్ ఫలితాల్లో అల్ఫోర్స్ కు ర్యాంకుల పంట



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఇంటర్ మరియు జేఈఈ మెయిన్స్ ఫలితాలను పురస్కరించుకొని, అల్వాల్ సర్కిల్ పరిధిలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం సంస్థ అధినేత నరేందర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలు సాధించాలంటే విద్యార్థులు కఠోర దీక్ష, శ్రమ మరియు లక్ష సాధన దిశగా, వారు ఏకాగ్రత ఉండాలని వివరించారు. జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రవిచంద్ర, ప్రహర్ష మరియు ఇతర విద్యార్థులను ఆయన అభినందించారు. అదేవిధంగా ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన హస్త, ఓయ అహ్మద్, శశాంక్, సిరి చందన, భవ్య శ్రీ, అఖిల్ రెడ్డి, వేదప్రియ, మరియు అభినవ్, బైపిసి కావ్య శ్రీ, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సౌమ్య మరియు బైపిసిలో కమలిక, మణికంఠన్ మరియు కమలిక ప్రీతి, ఇతర విద్యార్థులను పుష్పగుచ్చారు అందజేసి సన్మానించారు. ఇలాంటి ఉత్తమ ఫలితాల సాధనలో తోడ్పడిన అధ్యాపకులను తల్లిదండ్రులను నరేందర్ రెడ్డి అభినందించారు.

## ఘనంగా అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభం



**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కణజీగూడా లో అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని శ్రీవారి కృపకు రాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపకులు ఆలయ నిర్వహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి భక్తులను కోరారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయము సుప్రభాత సేవ విశేష అభిషేకము అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన జరిగాయని, బ్రహ్మోత్సవ హెూమాలలో పాల్గొనే భక్తులచే ఈరోజు సామూహిక కుంకుమా ర్చనలు జరిపించారు .తదనంతరం హెూమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశామని తెలి పారు . శనివారము సంకష్టహర చతుర్థి సందర్భంగా విశేష పూజలు ఉంటాయని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీయ ,సిద్దు, వెంకట్రావు భక్తులు పాల్గొన్నారు.

## ధర్మారంలో హాస్పిటల్ ను ప్రారంభించిన డాక్టర్ వివేక్



**ధర్మారం ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** ధర్మారం మండల కేంద్రంలో అధునాతన సదుపాయాలతో నిర్మాణం చేసిన సంజీవని హాస్పిటల్ ను శు క్రవారం రోజు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెలుగటూరు ధర్మారం మండలాల ప్రజలు హాస్పిటల్ ను ఉపయోగించుకోవాలని అత్యాధినిక సౌకర్యాలతో నిర్మించారు కావున ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, హాస్పిటల్ యజమాన్యాన్ని ఆయన కోరారు.

## వివాహానికి హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మైసిగండిసీనియర్ నాయకులు రామావత్ స్వాతి, బుజ్జి పాండు నాయక్ కుమార్తె ప్రశంస – చరణ్ నాయక్ వివాహానికి శుక్రవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజ కవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధా నరహదారి పై ఎం ఆర్ జి గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు రవి నాయక్, కడ్తాల్ మండలం జనసేన ప్రధాన కార్యదర్శి జటావత్ సరియా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటావత్ అమర్ సింగ్ నాయక్, భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి సభావత్ రాందాస్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ స్థానిక నాయకులు తులసి రామ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ అమృ నాయక్, రామావత్ దశరథ్ నాయక్, రామావత్ గోపీ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, కార్యకర్తలు స్థానిక నాయకులతో కలిసి స్నేహ బంధువుల, మిత్రులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, అధ్యక్షులు నాయక్ లకు వధూవరులు తరపున సీనియర్ నాయకులు పాండు నాయక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## యువత స్వయం ఉపాధి ఎంచుకోని సమాజం లో గౌరవం పొంది కుటుంబానికి తోడుగా నిలవాలి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**మహేశ్వరం ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మైసిగండి మైసమ్మ దేవస్థానం దగ్గర ప్రవీణ్, పవన్ లు ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ పాయింట్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,ఎంపీపీ కమిలి మొత్య నాయక్,డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతు.. యువత ఎవరి పై ఆధారపడి ఉండకుండా స్వయం ఉపాధి ఎన్ను కొని తమ కాళ్ళ పై తాము నిలబడి తమ కుటుంబాన్ని పోషించి సమాజం మంచి విలువలతో మెలగాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో పి ఎ సి ఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, రాంచందర్ నాయక్, కిషన్ నాయక్, రామదాస్ నాయక్, ప్రవీణ్, సుక్కో, శివ తదితరులు పాల్గొన్నారు

## స్వయం ఉపాధితో యువత రాణించాలి

**మహేశ్వరం, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి సభావట్ రాందాస్ నాయక్ అన్నారు, మైసిగండి మైసమ్మ ఆలయం ఆవరణలో ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ పాయింట్ ను అధికార ప్రతినిధి రాందాస్ నాయక్, కేతావత్ ప్రవీణ్ నాయక్, కేతావత్ పవన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ...నాణ్యమైన అన్ని రకాల టీలు, ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందిం చాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చేందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదా రులకు మంచి సేవలు అందించినప్పుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. అమ్మవారి ఆలయం వద్ద ఏ లాంటి ట్రాఫిక్ సిబ్బంది కలగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్ నాయక్, వరుణ్ నాయక్, కుమార్ నాయక్ స్థానికులు నాయకులు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీవాణి విద్యాలయంలో ఘనంగా కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే



**జగిత్యాల జిల్లా, ధర్మపురి, సౌజన్య 26 ఏప్రిల్:**చిన్నారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపి వారిని ఉన్నత విద్యను అభ్యసించే విధంగా తయారుచేస్తూ , వినయ, విధేయతతో కూడిన విద్యను అందించడమే ముఖ్య ఉద్దేశ్యంగా పలు రకాల వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నది శ్రీవాణి విద్యాలయం. ఇందులో భాగంగా 2023 24 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లోని శ్రీవాణి విద్యాలయం పాఠశాలలో కిండర్ గార్డెన్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డేని ఘనంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయం తరహాలో ప్రత్యేక దుస్తులు ధరింపజేసి మెమెంటోలు బహూకరించి తల్లితండ్రుల సమక్షం లో ప్రశంసా పత్రాన్ని , పురోగతి పత్రాన్ని అందజేశారు.ఈ సంధర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి అధునాతన విద్యా విధానం పట్ల చిన్నతనం నుండే పిల్లలు అవగాహన పెంచుకోని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడం లో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పాఠశాల డైరెక్టర్ సంగనభట్ల దినేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలవలన చిన్నారుల్లో నూతన ఉత్సాహం కలుగుతుందని ఇది వారి మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఉన్నత లక్ష్యాలు సాధించాలని 3వ వార్డ్ కౌన్సిలర్ సంతోషి ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బాధ్యులు . శంకర్ , అకాడమిక్ అడ్వైజర్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయిని బృందం, పోషకులు పాల్గొన్నారు



## కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలన్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



**చొప్పదండి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా ప్రచారానికి ఈనెల 28 న చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రజలు , బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పిటిసి సభ్యులు మాచర్ల సౌజన్య- వినయ్, సోసైటీ చైర్మన్ వినుపాల తిరుపతిరావు, మాది జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, డాక్టర్ అమిత్ రావు, మార్కెట్ చైర్మన్ లు గడ్డం చుక్కారెడ్డి ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ బంగారపు అజయ్ పట్టణ అధ్యక్షులు లోక్ రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీపెల్లి గంగయ్య, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది.



ఆంగ్లోవేదిక్ హైస్కూల్ లో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులతో పాఠశాల ఉపాధ్యాయబృందం

# మేడే సన్నాహ సమావేశం

**కోదాడ,ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సన్నాహ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నడిగూడెం మండల సీఐటీయూ ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ ఉపేందర్ హాజరై మాట్లాడారు కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి సిఐటియు అండగా ఉంటుందన్నారు.మేడే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నుండి వచ్చే సంక్షేమ పతాకాలపై ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.



# బయట పడ్డ బిజెపి అసలు రూపం



**భీమదేవరపల్లి ఏప్రిల్26 (నినాదం న్యూస్):** కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకుడు అనంత కుమార్ హెగ్డే మరియు రాజస్థాన్ కు చెందిన బిజెపి నాయకురాలు జ్యోతి మిర్ధా ఇరువురు మాకు 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని బహిరంగ ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో దేశంలోని ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రజలు ముక్తకంఠంతో నిరసనలు వ్యక్తం చేయడంతో ఎన్నికల సందర్భంగా పార్టీకి నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశంతో స్వయంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక అడుగు ముందుకు వేసి అంబేద్కరే మళ్లీ పుట్టిన రాజ్యాంగాన్ని మార్చలేడు అని ఆ వార్తలను సర్ధిచేసే ప్రయత్నం చేశారు, కానీ నరేంద్ర మోడీ ప్రకటన తర్వాత అతని మంత్రివర్గంలోని మరొక మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ రాజ్యాంగాన్ని మార్చితే తప్పేంటని మాట్లాడినారు తర్వాత భారత హెూం మంత్రి అమిత్ షా మేము అధికారంలోకి రాగానే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని మాట్లాడి లౌకికవాదాన్ని కాలరాసినాడు అదేవిధంగా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వారి సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ వాళ్లు రాజ్యాంగం గురించి బహిరంగంగా మాట్లాడకండి మనం అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని మార్చేద్దాం దానికి ఎలాంటి సందేహం లేదని వాక్యానించారు. ఈ రీతిగా బిజెపి నాయకులు వరుసగా రాజ్యాంగం గురించి లౌకికత్వం గురించి మరియు రిజర్వేషన్ల గురించి మాట్లాడడం రాజ్యాంగాన్ని మార్చేటువంటి అంశము వారి ఎజెండాలో ఉన్నటువంటి అంశం బయటపడింది. ఇప్పటికైనా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొందుతున్న ఓబీసీలు కూడా ముక్తకంఠంతో బిజెపిని వాక్యలను ఖండిస్తు రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పుతూ ఉద్యమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో.ఆర్డినేటర్ డ్యాగల సారయ్య, మహమ్మద్ షరీఫ్ఉద్దీన్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, దళిత సంఘ నాయకుడు రేణికుంట్ల బిక్షపతి, మాసాని శంకరయ్య, మాడుగుల మోహన్,ముజ్జిగ సంపత్,మలమరి ఎల్లయ్య,వలబోజు వెంకన్న,వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ నారాయణ స్కూల్ లో గ్రాడేషన్ డే వేడుకలు





**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని నారాయణ స్కూల్లో శుక్రవారం ప్రీ ప్రైమరీ విభాగం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ అంబికాలు హాజరై విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పట్టాలు అందుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమా, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహ్మదీయ షవర్మ ఔట్లెట్ను ప్రారంభించిన కార్పొరేటర్




**అల్వాల్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందించి మంచి పేరు తెచ్చుకొని, వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ చెప్పారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 133 డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహమ్మదీయ షవర్మ ఔట్ లెట్ కు ముఖ్యఅతిథిగా హాజరై ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రావణ్, జ్యోత్స్న లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 పైచిలుకు ఈ ఔట్ లెట్ లు ఉన్నాయని, నాణ్యతకు, శుచిశుభ్రతకు మారుపేరని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుల శ్రేయోభిలాషులు, నాయకుడు అనిల్ కిషోర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో దేశంలో సుపరిపాలన

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం 10 లక్షల కోట్లు మంజూరు చేసింది - బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏమాత్రం అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలందరికీ సుపరిపాలన అందించారని నల్గొండ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి.సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పరిధిలోని తమ్మర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం గ్రామంలో ప్రచార రథంపై వారు మాట్లాడుతూ గత పది ఏళ్లుగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపరి పాలన అందించారని తెలిపారు. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కుటుంబ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. నల్గొండ జిల్లాలో కమలం పువ్వు గుర్తుకి అత్యధికంగా ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రభారి రాష్ట్ర నాయకులు చాడ. శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బ. భాగ్యరెడ్డి, కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల. నారాయణ, బొలిశెట్టి. కృష్ణయ్య,నూనె. సులోచన, బండారు. కవితా రెడ్డి, అక్కిరాజు. యశ్వంత్, ఒరుగంటి. కిట్టు, శ్రీలత రెడ్డి, హనుమంతరావు చిట్టిబాబు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాసన్ రామానుజం 104వ వర్ధంతి



**కాప్రా, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాసన్ రామానుజం 104వ వర్ధంతి కార్యక్రమం ను కమలానగర్ లోని ఆఫీసులో శుక్రవారం గౌడుగు యాదగిరి రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మాట్లాడుతూ 19వ శతాబ్దంలో గణిత శాస్త్ర రంగంలో ఎన్నో ఆవిష్కరణలకు కారణభూతమైన శ్రీ శ్రీనివాసన్ రామానుజం చేసిన కృషి ప్రపంచానికి కొన్ని వందల పరిష్కారం కాని సమస్యలకు పరిష్కారాన్ని ఎత్తి చూపించిన మహాను భావుడు శ్రీ శ్రీనివాసన్ రామానుజన్ అని పేర్కొన్నారు. ముందుగా శ్రీ రామానుజన్ చిత్రపటానికి ప్రముఖ కళాకారులు బొమ్మగాని రుక్మయ్య, సామాజిక ఉద్యమ నేత జి శివరామకృష్ణ లు పూలమాలలు వేసి నివాళు లులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేకే ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొ న్నాడు. రామానుజన్ కనుగొన్న సూత్రాలు అపూర్వమైనవి, అప్పటి దాకా ఎవరూ పరిచయం చేయనివి, దానికితోడు వాటిని రామానుజన్ సమర్పించిన విధానం కూడా విభిన్నమైనది. 1913లో ఆయన ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో పనిచేసే జి. హెచ్. హార్డీ అనే గణిత శాస్త్రవేత్తను ఉత్తరాల ద్వారా సంప్రదించాడు. అతని పనిని చూసి ముగ్ధుడైన హార్డీ రామానుజాన్ని కేంబ్రిడ్జికి ఆహ్వానించాడు. శ్రీనివాస రామానుజన్ జీవించింది 33 సంవత్సరాల అయిన గణిత శాస్త్రంలో ఎంతో కృషి చేయగలిగారని అన్నారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రానికి జీవితానికి ఉన్న అనుబంధాలను శ్రీమన్నారాయణ గారు, బొమ్మగాని రుక్మయ్య, గౌడుగు యాదగిరిరావు, శారద తదితరులు వివరించారు. ఈ కార్యక్రమంలో జి శివరామకృష్ణ, లక్ష్మయ్య, లింగస్వామి, రుక్మయ్య, బంగారు నర్సింగరావు, శారద, శోభ, ఉన్ని కృష్ణన్, కోమటి రవి, పిబి చారి, తదితరులు పాల్గొన్నారు.

# వీర సైనికుల్లా పోరాడి బిజెపిని బొంద పెడదాం

## ప్రభాకర్ అన్న అడుగుజాడల్లో పని చేస్తా - అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తా - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** పొన్నాల ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ కు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు తీసుకొచ్చారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొంది స్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడ, చిగురుమామిడి, సైదాపూర్ మండల కేంద్రాల్లో రాజేందర్ రావ్ రోడ్ షోలు నిర్వహించి కార్నర్ మీటింగ్స్ లో ప్రసంగించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాక్షస ప్రభుత్వం పై వీర సైనికుల పోరాడి టీఆర్ఎస్ పార్టీని చిత్తు చేశారని, మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి పై పోరాడి బిజెపి ప్రభుత్వాన్ని పాతాలంలోకి తొక్కాలని పిలుపునిచ్చారు. తన తండ్రి జగపతిరావు గుండె గోపాలరావు పేట సర్పంచ్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, తమ గ్రామంలో తమ కుటుంబం వేణుగోపాల స్వామి ఆలయానికి స్థలం ఇచ్చి ఉచితంగా గుడి కట్టించిందని అయినప్పటికీ ఒకసారి కూడా ఆ మాట చెప్పి ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. బిజెపి నేతలు రాముడు ఏదో తమ ఒక్కరికే సొంతమైనట్టు, దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవుణ్ణి అడ్డం పెట్టుకొని ఓట్ల రాజకీయం చేస్తున్న బిజెపిపై రాముడు పగ తీర్చుకుంటాడని, రామరాజ్య స్థాపన కోసం పని చేసే కాంగ్రెస్ కు దేవుడితో పాటు ప్రజల దీవెన కూడా తోడైందనే నమ్మకం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికంగా కొచ్చిన కాంగ్రెస్ మూడు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో 5 హామీలను ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లిందని, ఆగస్టు 15 లోపు రుణమాఫీని కూడా అందించి పరిపూర్ణం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కార్మిక నాయకుడు కొప్పుల ఈశ్వర్‌ని ఎంపీగా గెలిపించుకోవాలి..!!!

## పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకొండ చందర్



**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** శుక్రవారం అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో పెద్దపల్లి జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు తాజా మాజీ ఎమ్మెల్యే కోరుకట్టు చందర్ బిఆర్ఎస్ పార్టీ నాయ కులతో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కొప్పుల ఈశ్వర్ గెలిపించడం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచిన కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు, రైతులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు 500 ఎకరానికి బోనస్ ఇస్తామని మళ్లీ హామీ ఇస్తున్నారు, 2000 నుంచి 4000 ఆసరా పెన్షన్ పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచడం లేదు. రైతుబంధు 12 వేల నుండి 10 15 వేలకు చేస్తామని చెప్పి ఇవ్వడం లేదు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని చేయడం లేదు కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని ఇవ్వడం లేదు ఇలాంటి మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈసారి బుద్ధి చెప్పాలి. ఉద్యమకారుడు కార్మిక నాయకుడు గుణవంతుడు కొప్పుల ఈశ్వర్ అన్న ను మన ఎంపీగా గెలిపించుకొని కాంగ్రెస్ మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు అయ్యేంతవరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తాం ప్రశ్నించే గొంతుక మన కొప్పుల ఈశ్వర్ అన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని చందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొలివాడ సరమాజీ సర్పంచ్ ధర్మా రాజేష్ ఎంపీటీసీ మట్ట లక్ష్మి గ్రామ అధ్యక్షుడు విష్ణు కోల సంతోషి గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి వచ్చే ఎన్నికల్లో రైతులు గుణపాఠం చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చెందర్



**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పుట్నూర్ గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరకంటి చందర్ ఆధ్వర్యంలో రైతులు టిఆర్ఎస్ నాయకులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. రైతులకు సంబంధించి ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని చెప్పి కోరారు.రైతుబంధు కౌలు రైతుకూలీ రుణమాఫీ క్వింటాల్కు 500 బోనస్ ఇస్తామని రైతులకు అరచేతిలో వైకుంఠం చూపెట్టారు. మీరు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు కావడం లేదు ఇవన్నీ ఎన్నికలు స్టాంటూ భావిస్తున్నాము కావున ఇప్పుడైనా మీరిచ్చిన హామీలను తక్షణమాలయేలా చూసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము. కానీ అలా కానిచో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలని చెప్పి పుట్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సమావేశంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి మాజీ సర్పంచులు చింతకింది సత్యనారాయణ పున్నం సాగర్ నాయకులు ఐలేష్ యాదవ్ బొడ్డు రాయమల్లు పలువు రైతులు పాల్గొన్నారు

# డిఎస్‌పి పార్టీ అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు ఆమోదం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో భాగంగా ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మేకల సుమన్ నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆమోదించిన వరంగల్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియకు సహకరించిన పార్టీ అధినాయకులకు ధన్యవాదాలు తెలియచేసారు.ఎస్సి, ఎస్టీ, బీసీ, బహుజనుల రాజ్యాధికార సాధనకు ప్రస్తుతం దేశంలో మిగిలి ఉన్న ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని ఆయన అన్నారు.భారత ఎన్నికల సంఘం డీ ఎస్ పి పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల కొరకు చెప్పుల గుర్తు కేటాయించిదని, దేశ ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న బి జె పి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలంటే ఓట్ల కోసం వచ్చే ఆ మూడు పార్టీల నాయకులకు ప్రజలు చెప్పులతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పూసల సాయిబాబా, డిఎస్పీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్కూరి సునీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు తప్పనిసరిగా
# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి





**జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ .**

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** లోక సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియ మావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు.శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా? ఏవైనా సమస్యలు ఉన్నాయా? ఎన్నికల ప్రవర్తనా నియమాలని పాటిస్తున్నారా? అని అడిగారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీఎం ద్వారా పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ విషయం ముందే తెలియజేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సి- విజిల్ ఆప్, సువిధ తదితర అంశాల గురించి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిగి తెలుసుకున్నారు .ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు వారికి సంబంధించిన ఎన్నికల ఖర్చుల నిర్వహణను పక్కగా నిర్వహించాలని, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు అన్ని అనుమతులను సింగిల్ విండో ద్వారా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల పోలీసు పరిశీలకులు ఆమోఘ్ జీవన్ గాంకర్, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నూతనకల్ ఏప్రిల్ 26నినాదం న్యూస్): పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో అలుగునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 20 కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ఆకర్షితులై చేరడం జరిగిందని పార్టీలో చేరిన వారన్నారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి,కో ఆప్షన్ నెంబర్ జాహగిర్ ,మండల ప్రధాన కార్యదర్శి బద్రి,చంద్ర రెడ్డి, నాగిరెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు చేయూత ఇవ్వాలి...సీనియర్ నాయకులు తిరందాస్ విష్ణు



**మిర్యాలగూడ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)**చేనేత కార్మికు లు ఉపాధి లేక కార్మికులు అవస్థలు పడుతున్నారని వారిని ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు తిరందాసు విష్ణు కోరారు. శుక్రవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి చేనేత కు చేయూతనిచ్చి సరైన ఉపాధి మార్గం చూపించాలన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు రుణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. మృతిచెందిన చేనేత క కార్మికులకు తక్షణమే ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు .

## మేడేను సింగరేణి కార్మికవర్గం
# విజయవంతం చేయండి



**రామగిరి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** సింగరేణి సంస్థలో నిర్వహించే 138 వ మేడేను సింగరేణి కార్మిక వర్గం విజయ వంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని సిహెచ్ పి లో మే-డే పోస్టర్ ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ ప్రైవే టు సంస్థలకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేస్తూ కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు తీసుకువచ్చి శ్రమదోపిడి కి కార్మికులను గురి చేస్తున్నారన్నారు. గత 16 సంవత్సరాలుగా కార్మిక వర్గానికి వేతనాలు పెంచకపోగా మార్కెట్ లో కార్మిక కుటుంబాలు కొనే పరిస్థితి లేనట్టుగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం జరుగుతుందని అన్నారు. కాబట్టి కార్మిక వర్గం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు ఎన్.సత్తి, సమ్మయ్య, గట్టు మురళి, దుర్గయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంకెనలో గంజాయి పట్టివేత



**పలిమెల ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** పలిమెల మండలం లోని పంకెన గ్రామంలో బస్టాండ్ సమీపంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు. మహదేవ్ పూర్ సీఐ రాజేశ్వరరావు ఆదేశాల మేరకు పలిమెల ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాగే రాజు అనే పంకేనా గ్రామానికి చెందిన వ్యక్తినీ అదుపులోకి తీసుకున్నారు అతని దగ్గర నుండి 350 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకొని అతనిని అరెస్ట్ చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం లో సదరు వ్యక్తి గత కొన్ని రోజులు గా గంజాయి ని యువత కి అమ్ముతున్నాడని సమాచారం మేరకు అతన్ని అరెస్ట్ చేసినట్టు తెలిపారు వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఎటు వెళ్తున్నారు ఎం చేస్తున్నారు అని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి అని లేదంటే ఇలా గంజాయి లేదా వివిధ వ్యసనాలకు బానిసలు గా మారుతారని జాగ్రత్త గా ఉండాలి సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై తమాషా రెడ్డి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.